# వెలిగింపబడిన నేత్రాలు

# (1:17-19ఎ)

కొద్ది సంవత్సరాల క్రిందట T.Vలో గబ్బిళాలను గూర్చి చూపించిన ప్రదర్శనను చూచాను. ప్రజలు చూచేదానికి భిన్నంగా గబ్బిళాలు "చూస్తాయి." మనం ఒక గదిలో కూర్చున్నప్పుడు, గోడలు, కుర్చీలు, పుస్తకాలు, జనులు వగైరాలను చూస్తాం. అదే గదిలోగుండా గబ్బిళం ఎగురుతూ ఉంటే, కాంతి కిరణాలతో గాక, శబ్దముల ప్రతిధ్వనులను వినడం ద్వారా "చూస్తుంది." ప్రాథమికంగా గబ్బిళాలు గుడ్డివి. తమ చుట్టునున్న లోకాన్ని ఎరగడంలో గబ్బిళాలు, ప్రజలు వేరైయుంటారు.

జీవితాన్ని కనుగొనే విషయానికి వస్తే, క్రైస్తవులు, క్రైస్తవేతరులు తీవ్రంగా వేరౌతారు. పౌలు దీనిని 1:17-19ఎలో గుర్తిస్తాడు. నిజ దేవుని ఎరుగని పట్టణంలో జీవిస్తున్న క్రైస్తవులకు అతడు ఈ సంగతిని వ్రాశాడు. ఈ క్రైస్తవులు *ekklesia*లో భాగమైయున్నారు. *Ekklesia* అనేది "సంఘానికి" క్రొత్త నిబంధన పదమైయుంది. దీనికి, "సమాజము, కూడిక, స్థానిక సంఘము" అని అర్థం. సంఘాన్ని (చర్చ్‌ని) పౌలు ఎన్నడు ఒక భౌతికమైన కట్టడం అనుకోలేదు. సంఘము, లేక *ekklesia,* ప్రజలతో నిర్మింపబడినది – ప్రభువైన యేసుక్రీస్తుచేత రక్షింపబడి, మార్చబడిన ప్రజయై ఉంది. అవిశ్వాసులు జీవితాన్ని చూచేదానికి పూర్ణ వ్యత్యాసంగా *ekklesia* సభ్యులు దాన్ని చూస్తారు. పౌలు చేసిన ప్రార్థనలో యిది ఉదహరించబడింది:

> మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్య మెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను (1:17-19).

తాము చూచే విధానంలోనే క్రైస్తవులు క్రైస్తవేతరులకంటె భిన్నంగా ఉంటారు. వాస్తవానికి, వెలిగింపబడిన మనోనేత్రాలు, లోకం ఊహించలేని విధానంలో జీవితాన్ని చూస్తాయి. అంటే, లోకం చూడలేని దాన్ని *ekklesia* చూస్తుంది?

## వెలిగింపబడిన మనోనేత్రాలు దేవుని చూచి ఆయనను ఎరుగ గలుగుతాయి

క్రైస్తవుడు దేవుని యెరిగినట్టుగా క్రైస్తవుడు కానివాడు దేవుని ఎరుగగలడా? క్రీస్తు సంబంధులు కానివారి పరిమితియైన విషయ పరిజ్ఞానాన్ని గూర్చి బైబిలు మనకు తెలుపుతుంది. "వారైతే అంధకారమైన మనస్సుగలవారై, తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు" (4:18). ఇప్పుడు నీవు కూర్చున్న గదిని నీవు చూస్తున్నట్టుగా గబ్బిళం ఎలా చూడలేదో, అలాగే క్రైస్తవుడు దేవుని చూచి, ఎరిగినట్టుగా క్రైస్తవేతరుడు ఎరుగలేడు. *ekklesia*కు బయట జీవితం ఒక విధంగా చూడబడుతుంది. *ekklesia*కు లోపలనున్న జీవితం మరోవిధంగా గ్రహింపబడుతుంది.

బహు ప్రత్యేకమైన దానిని క్రైస్తవులకు ప్రసాదించమని పౌలు దేవునికి ప్రార్థించాడు: అది, "జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు" (1:17బి). క్రీస్తునందు దేవుడు ఏమి చేశాడో, తనకు చెందినవారిపై క్రీస్తు ఎలాటి ప్రభావం కలిగియున్నాడో – అనేవాటికి సంబంధించి – "క్రైస్తవులకు మాత్రమే" ఉండే అంతర్ దృష్టి లేక సంపూర్ణ జ్ఞానము వారు కలిగియుండాలని అతడు కోరాడు.

"కలల పొలము" అనే కథలో రే కిన్‌సెల్లా అనే పాత్రధారి తన మొక్కజొన్న చేని మధ్యలో ఒక బేస్‌బాల్ ఆట స్థలాన్ని నిర్మించాడు. అతడు దాని నిర్మాణాన్ని పూర్తి చేసినప్పుడు, గత కాలంలో జీవించిన బేస్‌బాల్ ఆటగాళ్లు వచ్చి అందులో ఆడుతున్నారట. చాల కాలంవరకు, రే, అతని భార్యామణి, అతని కుమార్తె మాత్రమే ఆ ఆటగాండ్రను చూడగలిగారట. ఆ ఆటగాళ్లు యితరులకు అదృశ్యంగా ఉంటారట. అదృశ్యులెందుకంటె వారు నమ్మలేదు గనుక. ఆ కథలో రే చూస్తున్న ప్రజలను తాను చూడలేకపోతున్నందుకు, రే యొక్క బావమరిది రేకి మతిపోయిందని అనుకున్నాడు.

క్రైస్తవులకు ఆలాటిదొకటి సంభవిస్తుంది. చూడడానికి దేవుడు క్రైస్తవులకు ఏ సామర్థ్యం కలిగించాడో దానిని చూడలేని ప్రజలు మన చుట్టు ఉన్నారు. క్రీస్తుకు వెలుపలనున్న ప్రజలు దైనిక జీవితాన్ని చూస్తారు – యిండ్లు, కార్లు, పాఠశాలలు, యాత్ర స్థలాలు, మొదలైనవాటిమీద వారి దృష్టి ఉంటుంది. నిజం యొక్క సంపూర్ణత అదే అయ్యున్నట్టు వారు చూస్తారు. వారు కేవలం దృశ్యమైనవి, భౌతికమైనవి, పదార్థ సంబంధమైనవాటిని మాత్రమే చూడగలుగుతారు.

అయితే ఎఫెసీయుల పత్రిక 1లో, పౌలు పూర్ణంగా వేరైన నిజాన్ని లేక పరిమాణాన్ని గూర్చి పలికాడు. మన భౌతిక నేత్రాలకు అది అదృశ్యమైన మాట వాస్తవమే గాని, భౌతిక లోకం ఎంత నిజమైనదో అది అంతే నిజమైయుంది. పౌలు వేటిని గూర్చి వ్రాస్తున్నాడో, *ekklesia*గా మనం అవే సంగతులను గ్రహించగలుగుతాం.

క్రీస్తునందు దేవుడు దేనిని నెరవేర్చాడో, దానికి ప్రతిఫలంగా దేవుడు మన జీవితాలను శాశ్వతంగా ఎలా మార్చాడో చూడగలుగునట్లు ప్రతి క్రైస్తవునికి అనుగ్రహింపబడిన

పరిశుద్ధాత్మ సహాయం చేస్తాడు. కృప, క్షమాపణ, విమోచన, ఆత్మ సంబంధమైన స్వాస్థ్యము, మన ఆత్మలయందు దేవుని ఆత్మ యొక్క నివాసము అనే వాస్తవాలను చూడగలం, గ్రహించగలం. *ekklesia*కు వెలుపల వీటిలో ఏవియు నిజమైయున్నట్టు గోచరించదు.

ఇతరులు గ్రహించలేని, గ్రహించగల సామర్థ్యం దేవుడు *ekklesia*కు ఎందుకు అనుగ్రహించాడు? వ్యక్తిగతంగా మనం ఆయనను ఎరిగియుండాలని దేవుడు కోరుకున్నాడు. "మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమస్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించు నట్లు" పౌలు ప్రార్థించాడు (1:17).

ఆయనను నీవు ఎరిగియుండాలని దేవుడు కోరుకుంటున్నాడు. దేవునితో పైపైన కలిగిన పరిచయం అనేదానికి భిన్నంగా, దేవుని ఎరగడంలో పూర్ణమైన, లోతైన, వ్యక్తిగతమైన జ్ఞానం కలిగి ఉండాలనే పదాన్ని పౌలు వినియోగించాడు. ఈలాటి జ్ఞానము పాలుపంపులలోను, అనుభవంలోను కలుగుతుంది. ఏదో ఒకరిని గూర్చి కొన్ని వాస్తవాలు లేక కొన్ని వివరాలు ఎరిగి ఉండడం కంటెను, వ్యక్తిగతంగా ఒకనిని ఎరుగుటను అది నొక్కి పలుకుతుంది.

దేవుని గూర్చిన వ్యక్తిగతమైన జ్ఞానం క్రైస్తవుల మధ్యనే సాధ్యమౌతుంది. అందువలననే ప్రతి స్థానిక సంఘం నిజమైన *ekklesia*యై ఉండవలసియుంది. మనం జీవించే సమాజంలో మరి ఒక సంస్థగా దేవుడు స్థానిక సంఘాన్ని ఉద్దేశింపలేదు. కూడుకునే స్థలమో లేక కార్యక్రమాలో అనేవాటిని *ekklesia* అధిగమించి ఉంది. బైబిలు తరగతులు, ఆరాధన కొరకైన కూడికలు అనేవాటిని మించినదిగా అది ఎంచబడుతుంది. క్రైస్తవులు దేవుని ఎరగడానికి అవకాశం అనుగ్రహింపబడేదే నిజమైన *ekklesia* అయ్యింది.

దేవుని గూర్చిన జ్ఞానం అభివృద్ధి చేసుకొనడంలో సంఘంలోని ఒకరికొకరు సహాయం చేసుకొనడం తప్పనిసరియై ఉంటుంది. ప్రభువు యొక్క ఆత్మ ఎక్కడ నివసిస్తాడో అక్కడ క్రైస్తవులు పరస్పర ప్రభావంవలన దేవుని గూర్చిన జ్ఞానం వృద్ధియౌతుంది. దేవుని గూర్చిన జ్ఞానం ఒకరితో నొకరు పంచుకునేటప్పుడు అది జరుగుతుంది. "ఒకరికొకరు" అనే దానికి సంబంధించిన క్రొత్త నిబంధన ఆజ్ఞల[1] అమరికలో అభ్యాసం జరిగినప్పుడు అది ఏర్పడుతుంది. దేవుని ప్రసన్నతను అనుభవించినప్పుడు అది సంభవిస్తుంది.

ఈ పాఠంలో నీకు ఏది జ్ఞాపకం లేకపోయినా, దయతో దీనిని మాత్రము నేర్చుకో: "*ekklesia* (పరస్పర ప్రభావాన్ని కనుపరచుకునే క్రైస్తవుల గుంపు) దేవుని నిజంగా ఎరగడానికి రమ్యమైన అమరికను ఏర్పాటు చేస్తుంది."

పరస్పర ప్రభావాన్ని కనుపరచుకొనడానికిని, సహవాసానికిని, క్రైస్తవులు యితర క్రైస్తవులతో వ్యక్తిగతమైన బాంధవ్యాలు కలిగి ఉండడానికిని ప్రతి స్థానిక సంఘంలో ఉండే సంఘ నాయకులు తమను తాము అప్పగించుకోవాలి. తన తొలి దినాల్లో *ekklesia* ఈ పని చేసింది, మరియు అది అలాగే పని చేయాలని దేవుడు ఉద్దేశించాడు.

## వెలిగింపబడిన మనోనేత్రాలు అదృశ్యమైనవాటిని చూడగలుగుతాయి

నిరీక్షణ, స్వాస్థ్యము, మరియు శక్తి అనే మూడు అదృశ్య వాస్తవాలను పౌలు ప్రస్తావిస్తున్నాడు:

> మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో ... మీరు తెలిసికొనవలెనని (1:17–19).

క్రైస్తవులుగా మన నిరీక్షణ కండ్లతో చూడ వీలుపడదు. మన నిరీక్షణ మన మనో నేత్రాలకు మాత్రమే గోచరమౌతుంది. క్రైస్తవులు మాత్రమే దానిని వీక్షించగలరు. మనం ప్రభువైన క్రీస్తు వద్దకు రాకముందు మనకిట్టి నిరీక్షణ లేదు. "ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసుకొనుడి" (2:12).

క్రైస్తవులకు మాత్రమే ఈ నిరీక్షణ పరలోకమందు భద్రం చేయబడియుంది (కొలస్సీ. 1:5). "మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ" క్రైస్తవులకు మాత్రమే ఉంది (1 పేతురు 1:3). మన నిరీక్షణ మంచి ఉద్వేగంతో కూడిన మనోభావం కాదు. జీవితాన్ని గూర్చి నిశ్చయమైన స్వభావం కలిగి ఉండడం వంటిది మన నిరీక్షణ కాదు. తన జీవము మన జీవమైయున్నట్టును, ఆయన నిత్య నివాసము మన నివాసము కానైయున్నట్టును వాగ్దానం చేసిన సజీవుడగు ప్రభువుపై మన నిరీక్షణ యొక్క వాస్తవం కేంద్రీకృతమైయుంది. వెలిగింపబడిన నేత్రాలు మాత్రమే అట్టి నిరీక్షణపై తమ దృష్టిని నిలుపగలవు.

పైగా, *ekklesia* దేవుని సొంత స్వాస్థ్యమైయున్నట్టు కేవలం వెలిగింపబడిన నేత్రాలు మాత్రమే చూడగలవు. "పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో" క్రైస్తవులు చూడగలుగునట్లు ప్రార్థించాడు. దేవుడు కలిగియున్న దానియంతటిని లెక్కించు. సూర్య, చంద్ర, నక్షత్రముల శోభాయమానాన్ని గూర్చి యోచించు. దృశ్యమైన మహా విశ్వం యొక్క నక్షత్రరాసులను తిలకించి ఆశ్చర్యపడు దేవుని సృష్టి యావత్తును ఆయన ఎదుట పెట్టి, తన సొంత ధననిధి ఏదో సూచించుమని దేవుడు తనను తానే ప్రశ్నించుకుంటే, అది ఏమైయుంటుందో? అన్నిటిని మించి దేవుని అత్యంత విలువైన సొత్తు ఏదైయుంటుంది?

తాను సృష్టించిన విశ్వమంతటిలో ఉన్న ధననిధులన్నిటికంటెను అత్యంత విలువైన సొత్తును దేవుడు ఏరి తీసుకుంటాడని క్రైస్తవులు గ్రహించాలని పౌలు కోరుకుంటాడు! దేవుడు సంఘాన్ని చూచినట్టు లోకం దాన్ని చూడదు. సంఘానికి దేవుడు ఆరోపించిన అత్యధికమైన విలువను గూర్చి క్రైస్తవులలో కూడా ఎక్కువ మంది ఎరుగరు.

వెలిగింపబడిన నేత్రాలు సంఘాన్ని వేరుగా చూస్తాయి. అది దేవుని స్వాస్థ్యం, దేవుని ధననిధి, దేవుని విలువైన సొత్తయి ఉంది. సంఘానికి మనం చెందియున్నప్పుడు, దానికి మనం చెందియున్నాం. మనం *ekklesia*లో భాగమైయున్నాం – యుగములలో తన సొంత ప్రజలని ఆయన పిలువగలిగిన జనులకు సంబంధించిన ఆయన ఏర్పాటు విప్పారుతుంది.

మన లేఖన భాగంలో ప్రస్తావించబడిన మరి ఒక అదృశ్యమైన వాస్తవం – శక్తి. “విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తి యొక్క అపరిమితమైన మహత్మ్యమెట్టిదో ...” *ekklesia*కు సువార్త ద్వారా లభ్యమయ్యే శక్తి వైపుకు మన దృష్టిని మళ్లించడానికి పలు రకాలైన పదాలను వినియోగించాడు. 19వ వచనంతో “శక్తికి” నాల్గు వ్యత్యాసమైన పదాలను ఉపయోగించాడు.[2] క్రీస్తునందు సాధ్యపడునంత అత్యధికమైన శక్తిని మనం ఎదుర్కొంటామనే సత్యాన్ని నొక్కి పలకడానికి గాను శక్తి అనే ఒక పదానికి పైన మరొక దానిని పేర్చాడు. తన మహాత్మ్యమందు దాట శక్యంకానంత శక్తిని సమకూర్చి పెట్టినట్టు అది అర్థమిస్తుంది.

ఈ శక్తిని క్రైస్తవులు మాత్రమే చూడగలరు. వాస్తవానికి, కొన్ని సార్లయితే, దేవుని పనులయందలి బలహీనతనే అవిశ్వాసులు చూడగలరు. సిలువ క్రింది భాగంలో నిలిచి యున్న అనేకమంది జనం రక్షించు దేవుని శక్తి తన పనియందున్నట్టు చూడలేకపోయిన సంగతిని గుర్తుచేసికో. అపజయము, విఫలత అనేవాటిని తిలకించుతున్నట్టు వారు తలంచారు – మెస్సీయా అని తలంచుకొనిన ఏదో ఒక తప్పుడు మనిషి యొక్క మరణంగా అనేకులు భావించారు.

దానికి భిన్నంగా, మనోనేత్రాలు వెలిగింపబడినవారైతే, సిలువను రక్షించు దేవుని శక్తిగా వీక్షించారు. దేవుని పరలోకపు వర్ణింపలేని శక్తికి అది సాక్ష్యమిస్తుంది. విశ్వసించువారికందరికి, నిత్య జీవమునొసంగు శక్తి సమాధిలోనుండి బలంగా ప్రేలింది.

## ముగింపు

*ekklesia*లో క్రైస్తవులు ఏమి తిలకించ వచ్చారో దానిని అవిశ్వాస లోకము చూడనేరదు. వెలిగింపబడిన నేత్రాలను దేవుడు మనకు ప్రసాదిస్తాడు. లోకాన్ని మనం భిన్నమైన దృష్టితో చూచి, గ్రహించగలం. ఏదియెలాగున్నా, దీని విషయమై జాగ్రత్త: స్థానిక సంఘమును అందలి ప్రజలును సౌకర్యం కలిగించు లేక వసతి గిడ్డంగిగా నీ జీవితంలో ఉన్నట్టయితే, వెలిగింపబడిన నేత్రాలుగాని, నిరీక్షణగాని, వ్యక్తిగతమైన సంబంధాలు – యితర క్రైస్తవులతో – ప్రత్యేకించి ఆత్మ సంబంధమైన సంబంధాలు లేకుంటే, ఆ శక్తిని నీవు చవి చూడలేవు. దేవుని ప్రజలకు వెలుపల నీవు దేవుని చూడనూలేవు, ఎరుగనూలేవు.

స్థానిక సంఘం ఈ విషయంలో పని కలిగియుండేలా సహాయపడు. మీ నాయకులను బలపరచు. సంఘము తీవ్రంగా పని చేసే స్థితిలోనికి వచ్చేవరకును, “ఒకరికొకరు” అనేదాని విషయంలో క్రొత్త నిబంధన ఆజ్ఞలను స్థిరంగాను, సంపూర్ణంగాను స్థానిక

సంఘం అభ్యసించేలా వారిని ప్రోత్సహించు. అప్పుడు, అప్పుడు మాత్రమే, వెలిగింపబడిన నేత్రాలకు సంబంధించిన దీవెనను స్థానిక సంఘం అనుభవించగలదు.

---

సూచనలు

[1]ఈ ఆజ్ఞలలో, "ఒకరినొకరు ప్రేమింపవలెను" (యోహాను 13:34); "సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగముగలవారై ... యుండుడి" (రోమా 12:10); "క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి" (రోమా 15:7); "ఒకని భారము నొకడు భరించుడి" (గలతీ. 6:2); "యొకనికొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి" (1 థెస్స. 5:11); "యొక్కొక్కడు కృపావరము పొందినకొలది యొకనికొకడు ఉపచారము చేయుడి" (1 పేతురు 4:10); యిలాటివి యింకా అనేకములు చేర్చబడ్డాయి. [2]మొదటిది, *dunamis* ("శక్తి") సహజ సామర్థ్యమైన శక్తి. రెండవది, *energeia* ("పని చేయునది") ప్రతి ఆటంకాన్ని జయించునది. మూడవది, *kratos* ("బలం"), గమ్యాన్ని అత్యంత సామర్థ్యంతో సాధించగల శక్తి. నాల్గవది, *ischus* ("బలం") యివ్వబడిన బలము లేక సామర్థ్యం.

---

## శక్తివంతమైన మాటలు

బలమైన మనిషి, తిరిగిన కండలతో గదిలోనికి వచ్చినట్టయితే, "అతనికి శక్తి ఉంది" అని ఒకడు అనవచ్చు. "శక్తి" అనేదానికి గ్రీకు పదం *dunamis*. తన పిడికిలిని గోడలోగుండా దూసుకొనిపోయేలా అతడు చేయగలిగినట్టయితే, "అతనికి శక్తి నిశ్చయంగా ఉంది" అని వారు అనవచ్చు. ఈ సమయంలో వారు "energeia" అనే గ్రీకు పదాన్ని వాడతారు, ఎందుకంటె, అతడు తన "శక్తిని" బహిరంగంగా ప్రదర్శించాడు. *Energeia* అనేది *dunamis* యొక్క ప్రదర్శనయై ఉంది.

*Kratos*, లేక "ఏలుబడి చేయు శక్తి" అనేది "democratic" (ప్రజాస్వామ్యమనే) పదానికి మూలమైయుంది – "ప్రజా పరిపాలన." నాల్గవ పదం, *ischus*, అంటే "పొందియుండు శక్తి." రాజు తన సింహాసనం మీద ఆసీనుడైయుండునప్పుడు, తన ఉద్యోగపు హోదాను బట్టి తనకు కొంత శక్తి అనుగ్రహింపబడుతుంది.

ఈ నాల్గు పదాల్లో ప్రతిదీ 19వ వచనంలో కన్పిస్తుంది. క్రొత్త నిబంధనలో యిది బహు శక్తివంతమయ్యిందని చెప్పనవసరం లేదు.

ఎఫెసీయులకు: *పరిశుద్ధులను పెంచుట*
బాబ్ యాండియన్